



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఏప్రిల్ 3, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## స్పీకర్ చర్యలు తీసుకోకున్నా చేతులు కట్టుకొని చూస్తుండాలా?: సుప్రీంకోర్టు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం కోర్టు ఆగ్రహం



## బందిపోట్లలా కాంగ్రెస్ సర్కారు తీరు!: కేసీఆర్

జేబులు నింపు కొనేందుకు సీఎం, మంత్రుల పోటీ: కేసీఆర్ ఫైర్



## కుదిరితే సయోధ్య.. లేకుంటే

# ధర్మయుద్ధం: సీఎం రేవంత్

### తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంచితే మోదీకి ఏం నొప్పి?

### ఢిల్లీలో బీసీ పోరు గర్జన ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సయోధ్య కుదుర్చుకునేందుకే ఢిల్లీకి వచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రిజర్వేషన్లు పెంచని పక్షంలో కేంద్రంతో ధర్మయుద్ధం తప్పదని స్పష్టంచేశారు. రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం జాప్యం చేస్తే 'గద్దె దిగాల్సిందే.. లేకుంటే గ్రామాల్లో గద్దెలు కూలాల్సిందే'అని హెచ్చరించారు. బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన బీసీ పోరు గర్జన ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం జాప్యం చేస్తోందని విమర్శించారు. 'కురుక్షేత్ర యుద్ధానికి ముందు అయిననూ పోయి రావలె హస్తినకు అన్నారు. ధర్మ యుద్ధం కోసం ఢిల్లీకి వచ్చాం. సంధిలో భాగంగానే ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశాం. సయోధ్య కుదుర్చుకుందాం.. ఐదు గ్రామాలు ఇవ్వమన్నా నాడు దుర్యోధనుడు ఇవ్వలేదు. తర్వాత కురుక్షేత్రంలో ఏం జరిగిందో చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు మేము ఇచ్చుకుంటాం అని అడుగుతున్నాం. ఇకపై విజ్ఞప్తులు తీసుకొని ఢిల్లీకి రాం. గల్లీలకు వాళ్లు ఎట్లా వస్తారో చూస్తాం. ధర్మయుద్ధం ప్రకటించి మన సత్తా ఏంటో చూపుదాం'అని పిలుపునిచ్చారు.

**గద్దె దిగుడో.. గద్దెలు కూల్చుడో..**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంచుకుంటామని అడిగితే ప్రధాని మోదీకి వచ్చిన నొప్పేంటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీ కుర్చీ అడిగామా? లేక గుజరాత్‌లో అమలు చేయమన్నామా? అని నిలదీశారు. 'బీజేపీకి హెచ్చరిక జారీ చేస్తున్నా. అయితే రిజర్వేషన్లు పెంచాలి. లేదంటే మీరు గద్దె దిగాల్సిందే.. గ్రామాల్లో గద్దెలు కూలాల్సిందే. ఇదే నినాదంతో ముందుకు పోతాం. ఇప్పుడు రాకుంటే రిజర్వేషన్లు ఎప్పుడూ రావు. మీకు సహకారం అందించే సీఎంగా నేనున్నా. రాహుల్‌గాంధీ మద్దతు ఉంది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు అన్ని రాష్ట్రాలను ఏకం చేసి రిజర్వేషన్లు పెంచే బాధ్యత రాహుల్‌గాంధీ తీసుకుంటారు. మీరంతా ఏకమై ధర్మయుద్ధం ప్రకటించండి. మీ బలమేంటో పరేడ్ గ్రౌండ్‌లో చూపెట్టండి. మున్ముందు ఎర్రకోటపై మనమే జెండా ఎగురవేస్తాం. అందరం కలిసి రిజర్వేషన్లను సాధించుకుందాం'అని పిలుపునిచ్చారు.

**నరేంద్రమోదీ కమండల్ యాత్ర ప్రతినిధి**

రాహుల్‌గాంధీ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కులగణన చేపట్టామని, బీసీల రిజర్వేషన్ల పెంపు తీర్మానం చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు బీజేపీ విధానపరంగా వ్యతిరేకమని విమర్శించారు. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం మండల్ కమిషన్‌ను నియమిస్తే, దానికి వ్యతిరేకంగా బీజేపీ కమండల్ యాత్ర మొదలుపెట్టిందని తెలిపారు. ఆ యాత్ర ప్రతినిధే నరేంద్ర మోదీ అని విమర్శించారు. బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందనే 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను బీజేపీ ప్రభుత్వం వాయిదావేసిందని ఆరోపించారు. 'బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ కులగణన చేపట్టలేదు. మేము బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం లేదు. తెలంగాణలో రిజర్వేషన్లు పెంచుకోవడానికి అనుమతి ఇస్తే 10 లక్షల మందితో సభ పెట్టి మోదీని సన్మానిస్తాం. అలా కాకుండా మాపై అధికారం చెలాయిస్తామంటే నాడు రజాకార్లకు పట్టిన గతే ఇప్పుడు బీజేపీకి పడుతుంది. జనగణనతోపాటు కులగణన నిర్వహించాల్సిందే. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీసీల కోసం ప్రాణం

(మిగతా 2వ పేజీలో)



## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ

విద్యార్థులను చితకబాదిన పోలీసులు



## తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత

::: క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?:కిషన్‌రెడ్డి



కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి తర్వాత మరచిపోయారని అన్నారు. ప్రజల నుంచి ముఖ్యంగా బీసీల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఆమోదించారు తప్పితే, బీసీల బాగు కోరి కాదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్‌లలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 46 శాతం అని చెబుతున్నప్పుడు మీ మంత్రివర్గంలో 46 శాతం బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు. సగానికి పైగా ఉన్న బీసీలకు మీరిచ్చిన మంత్రి పదవులు రెండంటే రెండేనని, దీనిని బట్టే తెలుస్తుంది బీసీల మీద మీకు ఎంత ప్రేమ ఉందోనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ

(మిగతా 2వ పేజీలో)

## అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు



**వివాహేతర మోజులో పడి పిల్లలు, భర్తను చంపాలని కుట్ర**

**పెరుగు అన్నం తినకపోవడంతో బయటపడ్డ భర్త..**

**విచారణలో విస్తుపోయే నిజాలు**



## లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

### చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

### లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే

(మిగతా 2వ పేజీలో)





# ఎల్‌బినగర్‌లో కలసపాటి డెవలపర్స్ 2వ బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభం

### ప్రారంభానికి ముఖ్యఅతిథిగా కలసపాటి డెవలపర్స్ సి ఎండి రామకృష్ణారావు ప్రత్యర్థి సినిమా డైరెక్టర్ శంకర్ యూనిట్ సభ్యులు



ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఎల్ బి నగర్ విజయలక్ష్మి థియేటర్ సమీపంలో కలసపాటి డెవలపర్స్ వారి 2వ బ్రాంచ్ ఆఫీస్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలసపాటి డెవలపర్స్ సి.ఎండి రామకృష్ణారావు (ఆర్ కె) హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హెచ్‌ఎండిఏ, వైటిడిఏ, డిటిసిపి, ఫామ్ లాండ్స్, నూతన లేఅవుట్ లను ఏర్పాటు చేసి, పేద మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా బలపడడమే లక్ష్యంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో, ఫోర్త్ సిటీ, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సమీపంలో, విజయవాడ హైవే, సాగర్ హైవే, శ్రీశైలం హైవేలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో నూతన వెంచర్ లు ఏర్పాటు చేస్తున్న కలసపాటి డెవలపర్స్ సంస్థ మార్కెటింగ్ ఏజెంట్లకు, కస్టమర్లకు, అందుబాటులో ఆఫీసులు ఉండాలని, నేడు ఎల్ బి నగర్ మెట్రో స్టేషన్ కు అతి సమీపంలో విజయలక్ష్మి థియేటర్ సమీపంలో కలసపాటి డెవలపర్స్ 2 వ బ్రాంచ్ ఆఫీసును ప్రారంభించామని తెలిపారు. సినీ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ బండారు మణిదీప్ రియల్ ఎస్టేట్ రంగంలో మరింతగా ఉన్నత స్థాయికి ఎదగాలని. పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా బలపడేలా కృషి చేయాలని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో నీతి నిజాయితీకి మరో పేరు బండారు మనుదీ ప్ అని అన్నారు. కలసపాటి డెవలపర్స్ డైరెక్టర్ బండారు మణిదీప్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో నూతన వెంచర్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి కస్టమర్ తన పెట్టుబడి రెట్టింపు కావడానికి మా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు, రానున్న రోజుల్లో విజయవాడ హైవే, శ్రీశైలం హైవే, సాగర్ హైవేలో, నూతన లేఔట్లను తీసుకొస్తున్నామని తెలిపారు, రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ ఏజెంట్లు, మీరు ఏ ప్రాంతంలో వ్యాపారం చేయాలన్న మీకు కలసపాటి డెవలపర్స్ సంస్థ మీకు నూతన వెంచర్లను అందిస్తుందని తెలిపారు, మీకు అందుబాటులో ఎల్ బి నగర్ ప్రాంతంలో నూతన బ్రాంచ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాటి డెవలపర్స్ డైరెక్టర్స్ బండారు మణిదీప్, జిశాన్‌అలీ, ములుగురు శీను, ఎల్లయ్య గౌడ్, రాము, శ్రీను, రమేష్, దేవుడు నాయుడు, గణేష్ సాగర్, ఏలే భాస్కర్, ఆఫీస్ సిబ్బంది, టెలికాలర్స్ తదితరులు పాల్గొన్నారు



### కలసపాటి డెవలపర్స్ వారి ఎల్‌బినగర్‌లో 2వ బ్రాంచ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రత్యర్థి సినిమా డైరెక్టర్ శంకర్

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఎల్ బి నగర్ విజయలక్ష్మి థియేటర్ సమీపంలో కలసపాటి డెవలపర్స్ 2 వ బ్రాంచ్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పత్యర్థి సినిమా డైరెక్టర్ శంకర్ హాజరయ్యారు. ఆఫీస్ ప్రారంభోత్సవ పూజలో పాల్గొని. కలసపాటి డెవలపర్స్ డైరెక్టర్, ఆఫీస్ ఇన్చార్జి బండారు మణిదీప్ తో మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో మీరు మరింత ఉన్నత స్థాయికి చేరాలని. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో నూతన లేఔట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తో పలు సినిమా విషయాలపై మాట్లాడారు. త్వరలో మంచి సినిమాను ప్రజల ముందుకు తీసుకొస్తున్నానని తెలిపారు. థ్రిల్లర్, యాక్షన్, సెంటిమెంట్ తో కూడిన కథతో సినిమా మొదలు పెడుతున్నానని తెలిపారు

# బందిపోట్లలా కాంగ్రెస్ సర్కారు తీరు!: కేసీఆర్

## జేబులు నింపు కొనేందుకు సీఎం, మంత్రుల పోటీ: కేసీఆర్ ఫైర్



హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరు బందిపోట్లను తలపిస్తోందని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. వందలాది బుల్డో జర్లను రంగంలోకి దించి యూనివర్సిటీ భూమిలో విధ్వంసానికి పాల్పడటం రేవంత్ మనస్తత్వానికి అద్దంపడుతోందని విమర్శించారు. ఇతర అంశాల్లోనూ రేవంత్ దూకుడు ఇదే తరహాలో ఉండటాన్ని ప్రజలు తప్పు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం దిశగా వేగంగా పయనిస్తోందని, దానిని ఎవరూ రక్షించలేరని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని తెలుసుకునే సీఎంతోపాటు మంత్రులు వీలైనంత త్వరగా సొంత జేబులు నింపుకొనేందుకు పోటీ పడుతున్నారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని చెప్పారు. బుధవారం ఎర్రవల్లి నివాసంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు, దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి సహా 20కిపైగా మంది ముఖ్య నాయకులు పాల్గొన్నట్టు వెల్లడించాయి.

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు– 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

### అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు,



పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు– ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు– ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ– నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.



## చర్లపల్లి లో ఆరు కోట్ల రూపాయల వ్యయంతో సర్వమత స్మశాన వాటిక నిర్మాణం

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 2:చర్లపల్లిలో 6 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో స్మశాన వాటిక సుందరీకరణ పనులను చేపట్టామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు.హిందూ,ముస్లిం,క్రిస్టియన్స్ కు ఒకే చోట స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపట్టామన్నారు.హిందువులకు 2ఎకరాల 2 గుంటల స్థలం,ముస్లింలకు ఒక ఎకరం ఒక గుంట స్థలం,క్రిస్టియన్లకు ఒక ఎకరం ఒక గుంట స్థలం చొప్పున కేటాయించామన్నారు. ప్రభుత్వం వచ్చిన 16 నెలలోనే సుమారు 6 కోట్ల రూపాయల అంచనా తో స్మశాన వాటిక పనులు మొదలయ్యాయని తెలిపారు.పాత సమాధుల కూల్చివేతలు ఉండవని హామీ ఇచ్చారు.బర్నింగ్ ప్లాట్ ఫామ్స్,సిట్టింగ్ షెడ్ ఏరియా,అస్థికలు భద్రపరుచు స్థలం,చేయింజింగ్ రూమ్స్,గార్డెనింగ్ ఏరియా వంటివి నిర్మిస్తున్నామని తెలిపారు.కాటి కాపరికి,రజకుల సోదరులకు,నాయి బ్రాహ్మణలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.హిందూ ముస్లిం క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కి స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ బాలకృష్ణ, జిహెచ్ఎంసి మున్సిపల్ అధికారులు,హిందూ మత పెద్దలు, ముస్లిం మత పెద్దలు,క్రైస్తవ మత పెద్దలు,గ్రామస్తులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.




## హౌసింగ్ బోర్డ్ లో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 2:శ్రీ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ లో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని కొనియాడారు.సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు.సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వారి కృషిని,పట్టుదలను,వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన తరుణమిదని,కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయ అన్నారు.సబ్బండ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడంతోపాటు, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాల సాధన కు శక్తి వంచన లేకుండా కృషి చేశాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,మల్లేష్ గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 2:తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల భాగంగా పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,25 వేల పెన్షన్స్ సౌకర్యం చేస్తామని దాదాపు రెండు సంవత్సరాలు కావోస్తున్న ఇంతవరకు ఉద్యమకారుల అంశం పై స్పందించకపోవడం,స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏప్రిల్ 21 న జరగబోయే ప్లీనరీ సమావేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ప్లీనరీ సమావేశానికి ఆహ్వానిస్తూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేస్తూ ఉద్యమకారుల ప్లీనరీ లో పాల్గొంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి,అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్ గంగాపుత్ర,రాష్ట్ర మీడియా ప్రతినిధి దొమ్మాటి కిరణ్ కుమార్,ప్రతినిధి భాస్కర్,ఫోరం సభ్యులు నర్సింహ్మా చారి,వీరాచారి తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 2:ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ గౌడ సంగమ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,రాష్ట్ర నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తో కలిసి పాపన్న విగ్రహానికి పూల మాల వేసి మీర్పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ బీజేపీ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి ఘనంగా నివాళులర్పించారు.

# చిన్న చర్లపల్లి స్మశాన వాటిల అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి



కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 2:చిన్న చర్లపల్లి స్మశాన వాటికల అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంతగానో కృషి చేశారని చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డప్పు గిరిబాబు అన్నారు.చిన్న చెర్లపల్లి లోని హిందూ, ముస్లిం,క్రిస్టియన్ మతాలకు సంబంధించిన స్మశాన వాటికల అభివృద్ధికి అవసరమైన ఐదున్నర కోట్ల నిధులు విడుదల అయ్యాయని పేర్కొన్నారు.బుధవారం చిన్న చర్లపల్లి లోని హిందూ ముస్లిం క్రైస్తవ మతాలకు చెందిన స్మశాన వాటిక అభివృద్ధి పనులను స్థానిక మతాల పెద్దలతో స్థానిక నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చిన్న చర్లపల్లి లో మూడు మతాల స్మశాన వాటిక కోసం సుమారుగా ఐదు ఎకరాల 34 గుంటల స్థలాన్ని కేటాయించి ప్రహరీ నిర్మాణం చేయడంతో పాటు ఆయా మతాల కోసం మార్కింగ్ కూడా చేసి భూగర్భ డ్రైనేజీ లైన్లను నిర్మాణం చేయడం జరిగిందన్నారు.స్మశాన వాటిక అభివృద్ధి పనుల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిహెచ్ఎంసి అప్పటి కమిషనర్లు అమరపాలి,ఈలంబర్తి, మేయర్ గద్వాల విజయలక్ష్మి లను కలిసి 6 కోట్ల రూపాయల నిధుల మంజూరు కి కృషి చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా ముందుగా స్మశాన వాటికలలో కనీస సౌకర్యాల కల్పన కోసం 50 లక్షల నిధులు విడుదల అయ్యాయని గుర్తు చేశారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధులను స్మశాన వాటికల అభివృద్ధికి కేటాయించేందుకు సుముఖత వ్యక్తం చేయడం పట్ల స్థానికులు వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిసిఎస్ ప్రతినిధి ఎంపల్లి పద్మా రెడ్డి,జౌండ్ల ప్రభాకర్ రెడ్డి,బొడిగ రాజు గౌడ్,కాసుల ఆనంద్ రాజు గౌడ్,ఎంకిరాల నరసింహ,కడియాల బాబు, కొమ్ము రమేష్,రాగిరి నరసింహ,కొక్కొండ బాలరాజ్,నహీం, ఫయాజ్,రెడ్డి నాయక్,రాగిరి బాబు,తుమ్మల కృష్ణ,బివి పాల్,సామ్యూల్,కడియాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళులు




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 2 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బుధవారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను పాపన్న గౌడ్ ఏకం చేశారని, ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.. అనంతరం అందరికీ స్వీట్లు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయగౌడ్, నాయకులు సామల్ల వేణు, కటిపెల్లి గంగారెడ్డి, కొల్లూరి వేణు, కడార్ల చంద్రశేఖర్, కోడిపెల్లి స్వామి రెడ్డి, నల్ల గంగారెడ్డి, గౌడ సంఘ సభ్యులు, కౌండిన్య యూత్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.మైతపూర్ లో సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులురాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘ అధ్యక్షులు మోత్కూరి చిన్న కిష్ట గౌడ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు ఆయన ఆశయాలను గౌడ కులస్తులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు బత్తిని మహేష్ గౌడ్, అల్లకొండ రాజేశం గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి కృష్ణ గౌడ్, చిన్న సత్తన్న గౌడ్, అల్లకొండ శేఖర్ గౌడ్, జయానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## సాధన ఇన్స్టిట్యూట్ లో స్పెక్ట్రం రుగ్మతలపై అవగాహన

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్ 2:నాచారం డివిజన్ పరిధిలోని గల సాధన మానసిక వికలాంగుల ఇన్స్టిట్యూట్ లో జరిగిన వరల్డ్ ఆటిజం డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెక్ట్రమ్ రుగ్మత గురించి అవగాహన కల్పించడానికి,ఆటిజం ఉన్న వ్యక్తుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి,సమాజంలో వారి భాగస్వామ్యానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి నిర్వహించే ఒక అంతర్జాతీయ కార్యక్రమం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్,ఫౌండర్ చింతల రాజు,నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు,గోపాల్ రెడ్డి,సురేఖ రెడ్డి,కార్యదర్శి మధు సుధన్ రెడ్డి,విద్యార్థులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) ఏప్రిల్ 2జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపిన జిల్లా ఎస్పీ, దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించిన జిల్లా ఎస్.పి., కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## ఎంఎల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ను కలిసిన శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 2..... తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్ ను కేరళ మాజీ డైరెక్టర్ దేవరకొండ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ తదితరులు కలిశారు.



## ఆర్టీసీ ఉద్యోగులకు మహాలక్ష్మి డబ్బులు వస్తున్న జీతాలు ఇవ్వడం లేదు.... జేఏసీ నాయకులు

సికింద్రాబాద్ వార్త మిర్రర్ ఏప్రిల్ 2... టిజిఎస్ఆర్టి సి లో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు జీతాలు ఒకేరోజు జీతాలు చెల్లించాలని ప్రతి నెల ఒకటో తారీకున అన్ని కేటగిరీలలో జీతాలు ఇచ్చే సాంప్రదాయాన్ని తుంగలో తొక్కిన ఆర్టీసీ ఎండి మహాలక్ష్మి డబ్బులు వస్తున్న విడతలవారీగా కేటగిరి వైజ్ గా జీతాలు ఇచ్చే సాంప్రదాయాన్ని ఈ ఎండి వెంటనే మానుకోవాలని, అన్ని కేటగిరీలకు ఒకేరోజు జీతాలను చెల్లించే విధానానికి కట్టుబడి ఉండాలి విడతల వారీగా కేటగిరీల వారిగా జీతాలు చెల్లించే విధానాన్ని ఆర్టీసీ జేఏసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ పద్ధతి వలన కార్మికులు హౌస్ లోన్లు ఇతర ఈ ఈఎంఐ లు చెల్లించుటలో జాప్యం జరగటం వలన ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుంది కావున ఆర్టీసీ ఎండి కార్మికులందరికీ ఓకే రోజు జీతాలు చెల్లించి విధానాన్ని అమలు చేయాలని జేఏసీ డిమాండ్ చేస్తుంది జేఏసీ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్.కే హనుమంత్ ముదిరాజ్,వైస్ చైర్మన్,ఎం థామస్ రెడ్డి, కన్వీనర్, ఎండి మూలన్న, కో కన్వీనర్ కత్తుల యాదయ్య,కో కన్వీనర్,సుద్దాల సురేష్,బి.యాదయ్య జేఏసీ ట్రెజరర్,ఎన్.కమలాకర్ గౌడ్,డి. రామచంద్ర, బి.రాములు,బి.శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ అవేర్నెస్ అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ జగిత్యాల తిరుమల శంకర్) ఏప్రిల్ 2 సైబర్ జాగ్రత్త దివస్ లో భాగంగా బుధవారం రోజు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సెల్ డిఎస్పి డివి రంగారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ ఎన్. కృష్ణ గౌడ్ మరియు జగిత్యాల టౌన్ విమెన్ సుప్రియ లు స్థానిక గీతా విద్యాలయం హై స్కూల్లో విద్యార్థులకు ఆన్లైన్ బెట్టింగ్స్, ఐపీఎల్ టికెట్స్ మోసాలు గూర్చి అవగాహన కల్పించారు.



## అంగన్వాడీ లో ప్రీ స్కూల్ నమోదు శాతం పెంచాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడి కేంద్రం 5వ లో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో రాయికల్ సెక్టార్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ఫ్రీ స్కూల్ నమోదు శాతం పెంచాలని, పిల్లల ఎదుగుదల ప్రతినెల పర్యవేక్షిస్తూ, తల్లులకు గృహ సందర్శన ద్వారా సలహాలు, సూచనలు అందిస్తూ, తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలుపుతూ, అంగన్వాడి కేంద్రం నుండి అందించే సేవలు ప్రతి కుటుంబం అందుకోవాలని, ఎండాకాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని వారికి సరి అయిన పోషకాహారం అందించాలని తల్లులకు తెలపాలని ఆమె అన్నారు.. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, రాయికల్ సెక్టర్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుతు సరఫరాలో అంతరాయం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 2 జగిత్యాల జిల్లా రాయికల్ 33 కే.వి ఫీడర్‌లో నిర్వహణా పనులు చేపడుతున్న కారణంగా 03/04/2025 (గురువారం) ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు 33/11కేవీ రాయికల్ ఉపకేంద్రం మరియు దీని పరిధిలోని గ్రామాల లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అందు వల్ల, వ్యవసాయదారు లు మరియు విద్యుత్ వినియోగదారులు ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని సహనం తో స్వీకరించి, సహకరించవలసిందిగా కోరడమైనది. నవీన్ తుమ్మల అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)రాయికల్ గార్లు ఒక్క ప్రకటన లో తెలియజేశారు.



# ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, ఏప్రిల్ 2:-( వార్త మిర్రర్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో అడవిదేవులపల్లి మండల కేంద్రంలో బుధవారం ప్రారంభించి లబ్ధి దారులకు సన్నబియ్యం కిట్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ పాల్గొన్నారు. నూతనగా ఎన్నికైనందున వారికి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ లో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేక బియ్యం తప్పు దారి పట్టించి కొందరు దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందనే ఉద్దేశంతో పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందన్నారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్లాల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, సిద్ధూనాయక్, నాగునాయక్, నాయకులు డి.రవితేజ, బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ గొప్ప విషయం

## ఎంఎల్సి శంకర్ నాయక్

మిర్యాలగూడ ఏప్రిల్ 2:- (వార్త మిర్రర్) రాష్ట చరిత్రలో ఒక గిరిజనుడికి ఎంఎల్సిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించడం గొప్ప విషయమని ఎంఎల్ఏ కోటలో ఎంఎల్సిగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం, జంకుతండ గ్రామపంచాయతీ వాసుల ఆద్వర్యంలో పూలదండ, శాలువా, బోకెలతో ఘనంగా సన్మానించారు. సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు వుంటుందని చెప్పారు. ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్, సంఘం నాయకులు గోవర్ధన్, దేవూజ,తిరుపతినాయక్ లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శంకర్ నాయక్ మరిన్ని పదవులు పొందాలని కోరారు. రాష్ట మంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు గణేష్, మక్ల నాయక్, శంకర్ నాయక్, మాంగ్యనాయక్, మోతీలాల్, నెహ్రూ, పకీర, నగేష్, అఖిల్, నరేందర్, తులిసిరాం, లచ్చిరాం,నగేష్, దివాకర్, పవన్, చిన్న, మహేందర్,హుస్సేన్, పవన్, రాంబాబు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన ఎంపీడీవో శేషగిరి శర్మ

మిర్యాలగూడ ఏప్రిల్ 2:-( వార్త మిర్రర్) రాజీవ్ యువ వికాస్ పథకానికి మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలోనీ హెల్ప్ డెస్క్ లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నది. హెల్ప్ డెస్క్ పని తీరును ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ పరిశీలించారు. దరఖాస్తు దారుల నుండి కావాల్సిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అర్హులు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు ఉన్నారు.

# బాలాపూర్ మండల తహసిల్దార్‌కు బీజేపీ వినతి

## రేషన్ షాప్‌లలో పారదర్శకత కోసం కీలక డిమాండ్లు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 2 ...బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మండల తహసిల్దార్ కి ప్రత్యేక వినతిపత్రం అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి రేషన్ షాప్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరారు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా లక్షలాది పేదలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా నిత్యావసర సరుకులు అందజేస్తున్నందున, ఈ పథకం గురించి అవగాహన కల్పించేందుకు మోడీ చిత్రపటం రేషన్ షాపుల్లో ఉండాలని అభిప్రాయపడ్డారు అదేవిధంగా, రేషన్ డీలర్లు సరుకులు పంపిణీ చేసిన వెంటనే లబ్ధిదారులకు పూర్తి వివరాలతో కూడిన రసీదు అందించాల్సిందిగా ఎమ్మార్వో ని కోరారు. ఈ రసీదులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా స్పష్టంగా ఉంది కావున రసీదు తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని రేషన్ షాప్‌లలో రసీదు ఇవ్వకుండా సరుకులు మాత్రమే పంపిణీ జరుగుతోందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రతి లబ్ధిదారుడు రేషన్ తీసుకున్నపుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించింది. ప్రతి రేషన్ షాపుల్లో మోడీ చిత్రపటాన్ని 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని, ఇది అమలు కాకుంటే బాలాపూర్ మండల కార్యాలయం ఎదుట భారీ నిరసన



కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోచ నాయకులు నడిగూడ యాదగిరి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గౌరవ మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, గూడెపు ఇంద్రసేన, సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, తీగల సురేందర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్,కె అరవింద్, బంగారు రాహుల్, భరత్ ముదిరాజ్, ఎ సైదులు, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ గౌడ్, యాతం వెంకటేష్, తోట ఆరేందర్ రెడ్డి, బంగారు బాలకృష్ణ, మల్లెల మహేందర్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు





# రాజధాని ఢిల్లీ వీధుల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ సగరుల గర్జన

## ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ కు పాదయాత్రగా బయలుదేరిన సగరులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో బీసీకుల సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న మహా గర్జన ధర్నాకు రాజధాని వీధిలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర,ఆధ్వర్యంలో పాదయాత్రతో బయలుదేరిన మన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులు ఈ సందర్భంగా ఉప్పరి శేఖర్ సాగర మాట్లాడుతూ దేశంలో చేపట్టే జాతీయ జనగణన, ఓబిసి కులగణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. దేశంలో ఓ బి సి రిజర్వేషన్లను 27% నుంచి 50% పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు కల్లెట్ల మారయ్య సాగర్, లక్ష్మణ్ సాగర్, వివిధ జిల్లా సగర సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఎల్ ఆర్ ఎస్ ఫీజు, ఇంటి పన్ను రాయితీ గడువు పొడగింపు




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 2 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వ ఆదేశాలను సారంగా ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రేగులరైజేషన్ స్కీమ్) క్రింద 2020 సంవత్సరములో రూ.1000/- ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులకు మరియు అనుమతి లేని లేఅవుట్లలోని ఖాళీ ప్లాట్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ (ల్యాండ్ రేగులరైజేషన్ స్కీమ్) ఫీజులో 25% తగ్గింపు చేస్తూ తేదీ: 31-03-2025 ఇచ్చిన అవకాశాన్ని తేదీ:30-04-2025 వరకు పొడగిం చనైనది. ఉపయోగించుకొని ల్యాండ్ రెగ్యులర్జీ షన్ చేసుకొనగలరు. కావున ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోగలరని, ఇట్టి విషయములో మున్సిపల్ కార్యాలయములో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో గాని లేదా కాల్ సెంటర్ నెం.9493471494 కు సంప్రదించగలరని, మరియు 2025-26 ఆర్థిక సంవత్సరంనకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల అనగా ఏప్రిల్1 నుండి 30 లోపు ఇంటి పన్ను చెల్లించిన వారికి 5% రాయితీ కల్పించడం అయినది. కావున పట్టణ ప్రజలు ఇట్టి గొప్ప అవకాశం సద్వినియోగం చేసుకొని మీ యొక్క ఇంటి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని రాయికల్ పురపాలక సంఘం కమీషనర్ టి.మనోహర్ పత్రిక ప్రకటన లో కోరారు.



# పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

## - జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు

కల్వకుర్తి ఏప్రిల్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు అన్నారు. బుధవారం కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ప్రారంభించారు. ప్రతి పేదవాడు కడుపునిండా, సన్న బియ్యంతో భోజనం చేయాలనే మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పేదలకు అంద జేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్,హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, మాజీ వార్డు మెంబర్స్ బాల్ జంగయ్య,బాలమైసయ్య, కూన జయమ్మ, సాయమ్మ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాప మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య, డీలర్ రాములు, ఎముక రాము, డొక్కాజంగయ్య, రాజు, కోటేష్, యాదయ్య, చిన్న జంగయ్య, అంజయ్య, శివ లతో పాటు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది!?





కల్వకుర్తి ఊర్కొండ ఏప్రిల్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలో అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ ని సందర్శించి రేషన్ బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ సొమ్ము ఒకడిది సోకొకడిది'అన్నట్లుగా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని తమ ఖాతాలో వేసుకొని జబ్బలు చరుచుకుంటుంన్నది.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గత ఐదు సంవత్సరాలుగా రేషన్ సన్న బియ్యాన్ని ఉచితంగా పేద ప్రజల కోసం ఇస్తున్నందున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి గారు మండల జనరల్ సెక్రటరీలు పరశురాములు గారు బ్రహ్మచారి శివ ముత్యాలు లక్ష్మణ్ గౌడ్ వెంకట్ రెడ్డి గారు, శివశంకర్ బుచ్చయ్య దుబ్బ రాములు సందీప్ కొమ్ము శీను గణేష్ బండి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన- సర్దార్ సర్వాయి పాపన్న

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ సహజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఆధిపత్య కులాల పాలకులు బహుజనులను అణగదొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వయ సైన్యంతో దాడి చేసి దక్కన్ లో తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బమ్మారపు సురేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్, నాంపల్లి అరుణ్, గ్రామ ప్రజలు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపయ్య వర్ధంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 2.... సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ 317 వ వర్ధంతి సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి లో ఆకారం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహంకాళి సికంద్రాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి విచ్చేసి సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ దేశం కోసం రాజ్యం కోసం ఆయన చేసిన పోరాటాలను త్యాగాలను గుర్తు చేయడం జరిగింది. ఆనాడు మొగల్ సామ్రాజ్యాన్ని నిజాం నవాబులను ఎదిరించి పోరాడిన ఘనుడు సర్దార్ పాపన్న అని కొనియాడారు. దేశం కోసం ధర్మం కోసం అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి మొగల్ సామ్రాజవాదులను తరిమికొట్టిన ఘనత సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. మొగులను ఎదిరించిన మొట్టమొదటి వ్యక్తి సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ ని గోల్కొండ ను కైవాసం చేసుకొని పరిపాలించిన ఘనుడు సర్దార్ పాపయ్య గౌడని వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని మనమంతా ధర్మం వైపు నిలబడాలని దేశం కోసం పనిచేయాలని భరత్ గౌడ్ మేకల సారంగపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, వెంకటేష్ గౌడ్, పోచయ్య, భాస్కర్ గిరి, శారద మల్లేష్, మేకల కీర్తి హర్ష కిరణ్, వీరన్న,అంబాల రాజు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, ఇవి నరేష్, ఉపేందర్ యాదవ్, ఆదర్శ్ కుమార్, సౌందర్య, సాయి గౌడ్, అనూష, సరోజినీ గౌడ్, భానుమతి, ప్రభు గుప్తా, సతీష్ ముదిరాజ్, బిక్షపతి యాదవ్ మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లా విద్యాశాఖాధికారి రాము నాయక్ కు ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 2జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము నాయక్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లు ఘనంగా శాలువా తో సన్మానించి స్వీట్ తినిపించారు. జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి గా బాధ్యతలు స్వీకరించిన నుండి జిల్లా విద్యాశాఖను అన్ని రంగాల్లో ముందుండేందుకు అవిరళ కృషి చేస్తుండడంతో, అలాగే పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించిన సందర్భంగా డి. ఈ. వో ను ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా బాధ్యులు దొంగ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మాదిగలకు రెండు మంత్రులు

## పదవులు ఇవ్వాలి... ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 2.... తెలంగాణ రాష్ట్రం లో సుమారు 42 లక్షల జనాభా కల్గిన మాదిగలకు ఒక్క మంత్రి కూడా లేదని మంత్రి వర్గ విస్తరణ లో రెండు మంత్రి పదవులు మాదిగలకు ఇవ్వాల్సిందేనని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం జేఏసీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ మాదిగలకు 2ఎంపీ 4 ఎమ్మెల్యే పదవుల్లో అన్యాయం కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మాలలకే అవకాశం ఇచ్చారని చివరకు మంత్రి వర్గం లో కూడా 6గురు మాదిగ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ అన్యాయం చేస్తే జాతి ఊర్కోదని వర్గీకరణ చట్టం పేపర్లు మాకు మంత్రి పదవులు ఉద్యోగాలు మా సోదరులకు అయితే కాంగ్రెస్ మాలల పార్టీ అవుతుందని కాని తెలంగాణ లో సింగిల్ మేజార్టీ కులమైన మాదిగల ఓట్ల తోనే కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని అందుకే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు దరువు రమేష్, నాగరాజు, సత్యం, అంబేద్కర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలి

### సన్న బియ్యం పథకం పేదలకు వరప్రదాయని

కాప్రా,వార్త మిర్రర్,ఏప్రిల్02:కుషాయిగూడ పారిశ్రామిక వాడలోని రేషన్ షాపులో జిల్లా సివిల్ సప్లై అధికారిణి సుగుణ బాయ్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్న బియ్యం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి మహిళలకు బియ్యం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కార్మికులు అధికంగా నివసించే ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క కుటుంబం సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు టి.సంధ్య,సీనయ్య,చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్,కుషాయిగూడ పారిశ్రామిక వాడ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య,విద్యాసాగర్,పనగట్ల చక్రపాణి గౌడ్,గంప కృష్ణ, సారా అనిల్ ముదిరాజ్,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,కనకరాజు గౌడ్,సారా వినోద్ ముదిరాజ్, బి.వి.నరసింహారెడ్డి,వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## కృతిక విజయం వెనుక

## తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంది..నిమ్మల నరేందర్ గౌడ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 2 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే సిద్ధాల లావణ్య, బీరప్పల కుమార్తె సిద్ధాల కృతిక గ్రూప్-1 పరీక్షలో ఐదవ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు నిమ్మల నరేందర్ గౌడ్.ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, కృతిక విజయం వెనుక తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని, వారి అంకితభావం ఫలితంగానే ఈ ఘనత సాధించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంగ రవి గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ, బిఆర్ఎస్ నాయకురాలు సుర్విలత శేఖర్ గౌడ్ పాల్గొని కృతికకు శుభాకాంక్షలు తెలిపారు.

# వివాహిత పై అత్యాచారం కేసులో నిందితులు అరెస్టు

**- వివాహిత అత్యాచార ఘటనలో పలు విషయాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ**

**- ప్రెస్ మీట్ లో వెల్లడించిన నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్**

**- దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు**



కల్వకుర్తి, ఏప్రిల్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల పరిధిలోని ఉర్కొండ పేటలో వివాహితపై అత్యాచారం చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లో ప్రొడ్యూస్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఈ విషయమై బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డిఎస్పి కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి తెలిపిన వివరాల ప్రకారం.. ఉర్కొండ మండలం, ఉర్కొండ పేట గ్రామానికి చెందిన మర్పాకుల ఆంజనేయులు(25), ఎండి సాదిక్ బాబా(28), వాగుల్దాస్ మణి(21), కార్తీక్(20), మట్ట మహేష్ గౌడ్(28), హరీష్ గౌడ్(23),మట్ట ఆంజనేయులు(24) ఏడుగురు సభ్యుల ముఠా వీరు ఊర్కొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులపై నిఘా ఉంచేవారు. అదే నేపథ్యంలో శనివారం ఓ వివాహిత(27) తన పిల్లలతో ఆలయానికి చేరుకున్నారు. నిందితులలో ఒకడు అదే దేవాలయంలో అవుట్ సోర్స్ ఉద్యోగి విధులు నిర్వర్తిస్తూ.. వీరిని గమనించి తన అనుచర గణానికి తెలిపాడు.అనంతరం వివాహిత కాలకృత్యాలు తీర్చుకోడానికి తన బంధువుతో ఆలయానికి 150 మీటర్ల దూరానికి వెళ్లారు. అప్పటికే వారిని నలుగురు నిందితులు వెంబడించారు.మిగితా ముగ్గురుకి సెల్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని వివాహిత బంధువుపై దాడి చేసి ఆమెను ఏడుగురు కలిసి సాముహిక హత్యాచారం చేశారు. అనంతరం అత్యాచారానికి గురైన వివాహిత దాహమేస్తుందని నీళ్లు అడగగా ఆమె ముఖం పై మూత్రం పోశారని జిల్లా ఎస్పీ తెలిపారు.అనంతరం ఈ విషయం బయటకి చెప్తే మమ్మల్ని హత్య చేస్తామని వారిని బెదిరించారని ఎస్పీ అన్నారు. వారు బయటపడి దిక్కుతోచని పరిస్థితులలో సోమవారం ఉదయం ఊర్కొండ మండల పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఈ కేసు డిఎస్పి వెంకటేశ్వర్లు,ఎస్ఐలు కృష్ణ దేవ,కురుమూర్తి, సిఐ లు నాగార్జున,విష్ణు వర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించారన్నారు .సిసి ఫుటేజ్ ఆధారంగా మొదటగా ఆలయంలో పనిచేస్తున్న నిందితుడిపై దర్యాప్తు కొనసాగించగా కొన్ని అంశాలు బయటపడ్డాయని ఆయన అన్నారు.వివాహితపై గ్యాంగ్ రేప్ చేసిన ఏడుగురి పై క్రైమ్ 34/2025, 70(గ్యాంగ్ రేప్), 351 (3 క్రిమినల్ ఇంటిమిడేషన్), 310( 2 డకోటి ) సెక్షన్ ల క్రింద నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. కేసు చేదించి తగిన ఆధారాలతో నిందితులను పట్టుకున్న కల్వకుర్తి డివిజన్ పోలీసులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి పి. వెంకటేశ్వర్లు, సిఐ లు నాగార్జున, ఎస్ఐ లు మాధవ రెడ్డి, కృష్ణ దేవా, కురుమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు."

# జర్మనీ యువతి పై అత్యాచారయత్నం ఘటనను తీవ్రంగా ఖండించిన శిల్పారెడ్డి

**బాధిత మహిళను పరామర్శించిన బిజెపి మహిళా మోర్చా నాయకులు**

**-/మహిళా భద్రతలో విఫలమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఓటుబ్యాంకు రాజకీయాల కోసం నేరస్థులను కాపాడే కుట్రపై తీవ్ర విమర్శలు**

**నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలి**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 2 ...తెలంగాణలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో జర్మనీ యువతిపై జరిగిన అత్యాచారయత్నం ఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. బాధితురాలిని మీర్ పేట్ కార్పొరేటర్ మల్లేష్ , మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీరాములు యాదవ్ తో కలిసి పరామర్శించి, ఈ విషాద సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులో పోలీసు అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం నేరస్థులకు స్వర్గధామంగా మారడంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడం దురదృష్టకరమన్నారు. ఇటీవల హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలులో ఒంటరిగా ప్రయాణిస్తున్న యువతిపై లైంగికదాడి యత్నం, పహాడీ షరీఫ్‌లో జర్మనీ యువతిపై ముగ్గురు యువకుల అత్యాచారం, బాలీవుడ్ టీవీ నటిపై నగరంలో జరిగిన లైంగిక దాడి, నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండపేట అంజన్న ఆలయం వద్ద యువతిపై ఆకతాయిల దాడి లాంటి ఘోరమైన ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంలో అప్రమత్తంగా వ్యవహరించడం లేదని శిల్పారెడ్డి ఆరోపించారు. ఓవైపు అధికార పార్టీ అండతో, రాజకీయాల ముసుగులో నేరస్థులు నేడు మహిళల జీవితాలతో ఆటలాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. జర్మనీ యువతిపై అత్యాచారయత్నం ఘటనలో ముస్లిం వర్గానికి చెందిన నిందితులకు వత్తాసు పలకడం అన్యాయమని శిల్పారెడ్డి తీవ్రంగా స్పందించారు. స్వార్థ రాజకీయాల కోసం నేరస్థులను రక్షించడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠ అని మండిపడ్డారు. మహిళా భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను సరైన విధంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. బిజెపి మహిళా మోర్చా డిమాండ్లు:మహిళలపై దాడులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి. హైదరాబాద్‌లో మహిళా భద్రత కోసం పోలీసు పెట్రోలింగ్‌ను పెంచాలి.ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని బాధితులకు తక్షణ న్యాయం చేయాలి.మహిళా భద్రత కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ విస్తృతంగా పనిచేయాలి.సీసీటీవీ నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి, రైల్వే, బస్టాండ్లలో ప్రత్యేక భద్రత కల్పించాలి. ఇప్పటికైనా జర్మనీ మహిళపై అత్యాచారయత్నం కేసులో నిందితులను వెంటనే పట్టుకుని, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని శిల్పారెడ్డి గారు డిమాండ్ చేశారు. నిందితులను రక్షించేందుకు ప్రభుత్వం కుట్రలు చేయడం మానుకోవాలని.. న్యాయం కోసం బిజెపి పోరాడుతుందని శిల్పారెడ్డి తేల్చిచెప్పారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

### వర్ధంతి వేడుకలు



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 2 ...

బహుజన చక్రవర్తి సాయుధ పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా సాహెబ్ నగర్ లో సాహెబ్ నగర్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త రామ్ మహేశ్వర్ గౌడ్ (మహేష్ గౌడ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంలో నీళ్ల కృష్ణ గౌడ్, , నీళ్ల అశోక్ గౌడ్, కొత్త శ్రీధర్ గౌడ్, కొత్త వికాస్ గౌడ్, పున్నయ్య గౌడ్, నాగరాజు గౌడ్, పరమేశ్వర్ గౌడ్, రవీందర్ గౌడ్, పి కృష్ణా గౌడ్ తదితరులున్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపయ్య వర్ధంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 2.... సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ 317 వ వర్ధంతి సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి లో ఆకారం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహంకాళి సికంద్రాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి విచ్చేసి సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ దేశం కోసం రాజ్యం కోసం ఆయన చేసిన పోరాటాలను త్యాగాలను గుర్తు చేయడం జరిగింది. ఆనాడు మొగల్ సామ్రాజ్యాన్ని నిజాం నవాబులను ఎదిరించి పోరాడిన ఘనుడు సర్దార్ పాపన్న అని కొనియాడారు. దేశం కోసం ధర్మం కోసం అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి మొగల్ సామ్రాజవాదులను తరిమికొట్టిన ఘనత సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. మొగులను ఎదిరించిన మొట్టమొదటి వ్యక్తి సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ ని గోల్కొండ ను కైవాసం చేసుకొని పరిపాలించిన ఘనుడు సర్దార్ పాపయ్య గౌడని వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని మనమంతా ధర్మం వైపు నిలబడాలని దేశం కోసం పనిచేయాలని భరత్ గౌడ్ మేకల సారంగపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, వెంకటేష్ గౌడ్, పోచయ్య, భాస్కర్ గిరి, శారద మల్లేష్, మేకల కీర్తి హర్ష కిరణ్, వీరన్న,అంబాల రాజు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, ఇవి నరేష్, ఉపేందర్ యాదవ్, ఆదర్శ్ కుమార్, సౌందర్య, సాయి గౌడ్, అనూష, సరోజినీ గౌడ్, భానుమతి, ప్రభు గుప్తా, సతీష్ ముదిరాజ్, బిక్షపతి యాదవ్ మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రతిపక్షాలది పొలిటికల్ డ్రామా...

## అగర్బత్తి యాడ్ లా బిఆర్ఎస్, బి జె పి రిలేషన్

**-తెలంగాణలో రాము ఢిల్లీలో రేమో లా వీరి వ్యవహారం**

**బీజేపీ అంటేనే విద్వేషం బిఆర్ఎస్ అంటే అసూయ అభివృద్ధిని అడ్డుకోవడమే వీళ్ళ పని**

**ప్రజలారా ప్రతిపక్షాల వలలో పడకండి, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోకండి**

**బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 2 ...మహేశ్వరం నియోజకవర్గ ఏఐసీసీ కో-ఆర్డినేటర్ విచార్ విభాగ్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ హెచ్ సి యు పాలక మండలిలో ఉన్నది కేంద్ర ప్రభుత్వం నియమించిన బిజెపి ఆర్ఎస్ఎస్ సభ్యులు కాదా..? పాలకమండలి అనుమతి లేకుండా హెచ్ సి యు భూములను ప్రభుత్వం సొంతం చేసుకోగలదా..? హెచ్ సి యు అయితే కేంద్ర ప్రభుత్వం సుమోటగా వెంటనే చర్యలు తీసుకుంటుంది కదా..!కిషన్ రెడ్డి ఒక కేంద్ర మంత్రిగా ఉండి మరొక కేంద్రమంత్రికి మెమొరాండం ఇవ్వడం ఏంటిమైహోం కోసం కేసీఆర్ హయాంలో ఇదే "కంచె"ను చెరబట్టారు%ా 50 ఎకరాలకు ఎసరు పెట్టారు%ా'మైహోం విహంగ"కు కట్టబెట్టారుఫెవికల్ బ్రదర్స్ కేటీఆర్,కిషన్ రెడ్డికిఆ నాడు పర్యావరణం కనిపించ లేదుజింకల ఆర్తనాదాలు వినిపించ లేదునెమళ్ల ఆహాకారాలు చెవికెక్క లేదుఅది హెచ్ సి యు భూమి అన్న సోయి లేదుసుప్రీంలో కేసు గెలిచి రేవంత్ రెడ్డి సర్కారు ఇది తెలంగాణ సంపద అని ఆర్డర్ తేగానే ఆర్తనాదాలు, ఆహాకారాలు మొదలయ్యాయిఈ ఫెవికల్ బ్రదర్స్ కు మైహోం పై ఎందుకంత ప్రేమో!! తెలంగాణ జర ఆలోచన చెయ్యాలి.లేని జింకను చంపినట్టు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటుంది బీఆర్ఎస్%ా!!నీచ రాజకీయాలు చేయడం..నీతిమాలిన పనులు చేయడంలో దిట్ట బీఆర్ఎస్2004 లోనే ఆ భూమిని నాటి ప్రభుత్వానికి అప్పగించిన హెచ్ సి యు హెచ్ సి యు పక్కన అనుకోని ఉన్న టి ఎన్జీవో భూములు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు 15 ఎకరాలు కేటాయింపు టీఎన్జీవో భూముల్లో శ్రీనివాస్ గౌడ్ తో పాటు ప్రముఖులకు అక్రమ పద్ధతిలో స్థలాలు కేటాయింపు విచారణ పూర్తయింది కాబట్టి అక్రమాలు ఎక్కడ బయటపడతాయని బి ఆర్ ఎస్ నేతల గగ్గోలు ప్రజలారా, ప్రతిపక్షాల వలలో పడకండి, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోకండి.బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కోరారు